بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 24.01.2020 (Telugu)**

## ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన
## హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.03.2020 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ. హజ్రత్ అబ్దుల్లాహ్ తండ్రి పేరు రవాహ బిన్ సాలబ, వారి తల్లి పేరు కబ్షా బిన్తె వాఖిద్ బిన్ అమర్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్ వంశమైన బనూ హారిస్ బిన్ ఖజ్రజ్‌కు చెందిన వారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ బైఅతె అఖ్బ సానియాలో పాల్గొని యుండిరి. బనూ హారిస్ బిన్ ఖజ్రజ్‌నకు నాయకులుగా వుండిరి. వీరి ఉర్ఫ్ అబూ ముహమ్మద్ లేదా కొందరు అబూ రవాహ, అబూ అమర్ అని కూడ అంటారు. అన్సార్‌లోని ఒక వ్యక్తి ఇట్లు ఉల్లేఖించెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహను హజ్రత్ మిఖ్దాద్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. ఇబ్నె సాద్ ప్రకారము వారు నబీ సల్లల్లాహు అలైహి వసల్లంనకు దైవవాణి లేఖకునిగా యుండిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొన్నారు. మౌతా యుద్ధములో వీరు అమరులైరి. మౌతా యుద్ధ నాయకులలో ఒకరిగా వీరు కూడ యుండిరి.

ఒక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ఉపదేశించుచుండిరి. ఖుత్బాలోనే వారు కూర్చో అని అనిరి. ఇది వినగానే వారు మస్జిద్ బయటనే ఎక్కడ వుండిరో అక్కడే కూర్చొనిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ముగించిన తర్వాత వారికీ విషయము తెలియగా వారిట్లనిరి.

زادك الله حرصا على طواعة الله وطواعة رسوله

అనగా అల్లాహ్ విధేయత, అతని ప్రవక్త విధేయత కోరికలో అల్లాహ్ నిన్ను మరింత పెంచునుగాక! ఇటువంటి సంఘటనే హదీసు పుస్తకములలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ గురించి కూడ లభిస్తుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ జిహాద్ సందర్భమున అందరి కంటే మొదలు బయలు దేరి అందరి తర్వాత ఇంటికి చేరుకునేవారు. హజ్రత్ అబూ దర్దా ఇట్లనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహను ప్రస్తావించని దినముతో నేను శరణము కోరుతాను. వారు ముందటి నుండి వచ్చి నన్ను కలిసినప్పుడు నా యదపై చెయ్యి వేస్తారు. వెళ్ళుచుండగా నాతో కలిసినప్పుడు నా భుజాలపై చెయ్యి వాల్చి నాతో ఇట్లనేవారు. **یا عویمر اجلس فلنؤمن ساعة** ఓ ఉవైమిర్! విశ్వాసమును స్మరించుకొనుటకు కొంచెం కూర్చో. కావున మేము కూర్చొని అల్లాహ్ కోరినంత వరకు మేము దైవ స్మరణ చేసేవారము. అనంతరం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఇట్లనేవారు. ఓ ఉవైమిర్! ఇవి విశ్వాస సభలు. హజ్రత్ ఇమామ్ అహ్మద్ పుస్తకము కితాబుజ్జుహ్‌ద్‌లో ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఎవరితోనైనా కలిసి నప్పుడు కొంచెం కూర్చో మనము మన పోషకునిని స్మరించుకుందాం అని అనేవారు. దేవదూతలు గర్వపడే సమావేశముల పట్ల ఇబ్నె రవాహకు చాలా ఆసక్తి గలదు. అల్లాహ్ తఆలా అతనిని కరుణించుగాక అని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్నట్లు ఇందులో చర్చించబడెను.

హజ్రత్ అబూ హురైరహ్ కథనము ప్రకారము నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. **نعم الرجل عبد الله ابن رواحة** అనగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఎంతో మంచి వ్యక్తులు. ఖైబర్ విజయము తర్వాత పండ్లు, పంటలను అంచనా వేయుటకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహను వారు సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. ఒక సారి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ చాలా అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోయిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పరామ

ర్శించుటకు వెళ్ళినప్పుడు వారిట్లనిరి. ఓ అల్లాహ్! ఇతని మృత్యువు నిర్ణయించబడినచో ఇతనికి సౌలభ్యము కల్పించుము. ఇంకా మరణ సమయము రాకున్నచో ఇతనికి స్వస్థత కల్పించుము. అనంతరం హ(జత్ అబ్దుల్లాహ్ జ్వరము తక్కువ అగుచున్నట్లు భావించి, ఇట్లనిరి. ఓ దైవ (పవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నేను అనార్యోగముతో వున్నప్పుడు నా తల్లి నాతో ఇట్లను చుండెను. ఓ నా పర్వము! ఓ నా అసరా! అప్పుడు నేనొక దేవదూతను చూచితిని. అతడు లోహపు గదా పట్టుకొని నిలబడి నువ్వు ఇలాగే వున్నావా? అని నన్ను అడుగుచుండెను. నేను అవునని చెప్పినచో అతడు ఆ గదాతో నన్ను హతమార్చేవాడు.

వీరు కవి కూడ. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరపున వ్యతిరేకుల దూషణలకు సమాధాన మిచ్చే కవులలో వీరొకరు. వీరి పద్యములను విని ఒక సారి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఇబ్నె రవాహ అల్లాహ్ నీకు స్థిరత్వము (పసాదించుగాక! అని అనిరి. ఈ దుఆ వలన అల్లాహ్ వారికి అమరులై, స్వర్గ ద్వారములు వారి కొరకు తెరువబడినంత వరకు మంచి స్థిరత్వము (పసాదించెనని హష్షామ్ బిన్ ఉర్వ అనేవారు. ఇబ్నె సాద్ కథనమిట్లు గలదు. والشعراء يتبعهم الغاوٗن అనగా కవులను మార్గ(భష్టులు మా(తమే అనుసిరస్తారు అను సూక్తి అవతరించినప్పుడు హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఇట్లనేవారు. అల్లాహ్ తఆలా తెలిపిన اِلَّا الَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ అనగా విశ్వాసించి, సత్కర్మలు చేసిన వారు తప్ప సూక్తికి చెందిన వారిలో నేనున్నానని అల్లాహ్‌కు తెలుసని అబ్దుల్లాహ్ బిన్ రవాహ అనేవారు. మ'జముష్షుఅరా రచయిత ఇట్లు (వాసెను. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఇస్లాం కంటే పూర్వము కూడ మంచి గౌరవము, మర్యాద కలిగి వుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవములో హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఒక పంక్తి పద్యమనిరి. దానిని వారి అత్యుత్తమ పంక్తి అని చెప్పుకో వచ్చును. ఆ పంక్తి వారి మనోభావాలను మంచిగా వ్యక్తపరచును. ఆహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంబోధిస్తూ హ(జత్ అబ్దుల్లాహ్ ఇట్లనిరి. హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము గురించి స్పష్టమైన సంకేతము లు, (పకాశవంతమైన మహిమలు లేకున్నను వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి వారి గొప్పతనమును తెలుపుటకు సరిపోయేది.

మూర్ఖత్వ కాలములో కూడ హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహకు చదవడం, (వాయడం వచ్చేది. వాస్తవానికి ఆ కాలములో అరబ్‌లో అక్షరాస్యత చాలా తక్కువ వుండెను. బదర్ యుద్ధము ముగిసినప్పుడు విజయ సందేశము వినిపించుటకు బదర్ మైదానము నుండి హ(జత్ జైద్ బిన్ హార్సను మదీనాకు, హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహను అవాలికి అనగా మదీనా పై భాగమునకు పంపిరి. హ(జత్ సయీద్ బిన్ జుబైర్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై కూర్చొని మస్‌జిదె హారంలో (పవేశించిరి. వారు క(రతో అస్వద్ రాయిని ముద్దాడుచుండిరి. వారి వెంట హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ వుండిరి. వారు వారి ఒంటె ముకుతాడు పట్టుకొని వుండిరి. వారప్పుడు ఈ పద్యము పాడుచుండిరి. వాటి అనువాదమిట్లు గలదు. ఓ అవిశ్వాసులారా! వీరి మార్గము నుండి తప్పుకోండి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చినందుకు మేము వి(శాంతి ఆలోచన కలగకుండా మీ తలలను తప్పించాము. హ(జత్ ఖైస్ బిన్ అబూ హాసిమ్ ఇట్లు తెలిపిరి. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దిగి మా ఒంటెలను నడుపించుము. అప్పుడు వారు పద్యము పాడిరి. దాని అనువాదమిట్లు గలదు. ఓ అల్లాహ్! నువ్వు తలచినచో మేము సన్మార్గము పొందేవారము కాదు, దాన, ధర్మము లు కూడ చేసే వారము కాదు, నమాజులు చదివే వారము కాదు. మాపై శాంతి, తృప్తి అవతరింప జేసితివి. మేము శ(తువులను ఎదురించినప్పుడు మాకు నిలకడ (పసాదించుము. ఎందుకనగా అవిశ్వాసులు మాపై దాడి చేస్తున్నారు. వీరిని కరుణించుము అని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. బదులుగా ఆహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వలన ఈ కరుణ అనివార్యమయ్యెనని హ(జత్ ఉమర్ అనిరి.

హ(జత్ ఉబాదహ్ బిన్ సామిత్ ఇట్లు తెలిపిరి. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహను పరామర్శించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చినప్పుడు వారి గౌరవమునకు వారు లేచి కూర్చోలేక పోయిరి. వారిట్లనిరి. నా సమాజములోని అమరులు ఎవరో నీకు తెలుసా! ముస్లిం హతమైనచో అతడు అమరుడని (పజలు సమాధానము చెప్పిరి. అటులైనచో నా సమాజపు

అమరులు తక్కువగుదురని వారనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ముస్లిమ్ హతమగుట అమరుడగుట, కడుపు నొప్పితో మరణించువాడు అమరుడు, నీటిలో మునిగి మృతి చెందిన వాడు అమరుడు, ప్రసవ సమయములో మరణించిన స్త్రీ అమరులలో పరిగణించబడును. ఇవన్నీ అమరుల రకాలు.

హజ్రత్ ఉర్వ బిన్ జైద్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌతా యుద్ధము సందర్భమున హజ్రత్ జైద్ బిన్ హార్సను సైన్యాధికారిగా నియమించి, ఇట్లనిరి. వీరు అమరులైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ వారి బదులు నియమితులగుదురు. జాఫర్ కూడ అమరుడైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ నాయకులగుదురు. అబ్దుల్లాహ్ కూడ అమరులైనచో ముస్లిములు తలచిన వానిని నాయకునిగా ఎన్ను కోవలెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అప్పుడు ఈ పద్యము చదివిరి. నేను దయామయుడైన అల్లాహ్‌తో క్షమాపణ యాచిస్తున్నాను. పెద్ద గాయము చేయునట్టి, నురుగు వస్తున్న తాజా రక్తము పారించు నట్టి ఖడ్గ దాడి చేయుటకు, కర్తమునకు గట్టి దాహమున్న వ్యక్తిగా పేగులను చీల్చుచు కాలేయం నుండి బయటికి వెళ్లు బర్ఛితో దాడు చేయుటకు నేను అనుగ్రహము కోరు చున్నాను. ప్రజలు నా సమాధి వద్ద నుండి వెల్తూ యుద్ధములో పాల్గొను ఓ వ్యక్తి! అల్లాహ్ నీకు మేలు కలిగించు గాక! అనవలెను.అల్లాహ్ అలాగే మేలు కలిగించవలెను. అనంతరం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వీడ్కోలు పలికిరి. మౌతా ప్రదేశములో మూడు వేల సంఖ్యలో వున్న ముస్లిములు మూడు లక్షల అవిశ్వాసులతో తల పడిరి. ముస్లిముల సైన్యాధికారులు ఒకరి తర్వాత మరొకరు అమరులైరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తఆలా ఈ అమరత్వ వార్తను తెలిపెను.

హజ్రత్ అనస్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ జైద్, హజ్రత్ జాఫర్, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైన విషయము నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు తెలిపిరి. అప్పుడు వారిట్లనిరి. జైద్ పతాకము తీసుకోగా అతడు అమరుడయ్యెను. అనంతరం జాఫర్ తీసుకొనెను, అతడు కూడ అమరుడయ్యెను. అనంతరం అబ్దుల్లాహ్ బిన్ రవాహ తీసుకొనెను. అతడు కూడ అమరుడయ్యెను. వారు కన్నీరు కార్చుచుండిరి. అనంతరం పతాకమును అల్లాహ్ ఖడ్గముల లోని ఒక ఖడ్గము తీసుకొనెను. తుదకు అల్లాహ్ అతని ద్వారా విజయము నొసంగెను.

హజ్రత్ అయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. హజ్రత్ జైద్ బిన్ హార్స, హజ్రత్ జాఫర్, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైనప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో కూర్చొని వుండిరి. వారి ముఖము నుండి బాధ, దుఃఖము స్పష్టమగుచుండెను.

హజ్రత్ ఉర్వ ఇట్లు ఉల్లేఖించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై స్వారి అయిరి. వారు తమ వెనుక ఉసామాను కూర్చొనబెట్టుకొనిరి. వారు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను పరామర్శించుటకు బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ తెగకు వెళ్ళిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గుంపు దగ్గరి నుండి వెళ్ళిరి. అందులో అబ్దుల్లాహ్ బిన్ ఉబై కూడ యుండెను. అదే గుంపులో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ వుండిరి. గుంపుపై స్వారి వలన దుమ్ము పడగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై తన పంచెతో తన ముక్కు మూసుకొని ఇట్లనెను. మాపై దుమ్ము లేపకుము. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుమ్ అని, స్వారి దిగి, వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించిరి. వారికి ఖుర్‌ఆన్ చదివి వినిపించిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఇట్లనెను. ఓ వ్యక్తి! ఇది మంచి పద్ధతి కాదు. నువ్వు చెప్పుచున్నది నిజమైనచో నువ్వు నీ నివాసానికి వెళ్ళు, అక్కడికి వచ్చిన వారికి నువ్వు వినిపించుము. తక్షణమే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు మా సమూహముల వద్దకు రండి. ఇది మాకు ఇష్టమే. హజ్రత్ అబూ దర్దా ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట రమజాన్ నెలలో తీవ్ర వేడిలో బయలు దేరితిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ తప్ప మాలో మరెవరు ఉపవాసముండ లేదు. హజ్రత్ మిర్జాషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. మస్జిద్ నబ్వీ నిర్మాణము సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా దుఆ చేయుచు శంకు స్థాపన చేసిరి. అనుచరులు, తాపీ మేస్త్రీలు, కూలీలుగా పని చేసిరి. ఇందులో అప్పుడప్పుడు ఆంహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం స్వయాన పాల్గొనేవారు. అనుచరులు పని చేయుచు అబ్దుల్లాహ్ బిన్ రవాహ పలికిన ఈ పంక్తిని చదివేవారు.

اللهم ان الاجر اجر الأخرة فارحم الانصار والمهاجر

అనగా ఓ అల్లాహ్! నిజమైన ప్రతిఫలము పరలోక ప్రతి ఫలమే. నువ్వు నీ అనుగ్రహముతో అన్సార్, ముహాజిర్లను కరుణించుము. అనుచరులు ఈ పద్యము చదివినప్పుడు కొన్ని సార్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం కూడ వారితో పాటు చదివేవారు. ఈ విధంగా ఒక సుదీర్ఘ కాలము తర్వాత ఈ మస్జిద్ నిర్మాణము పూర్తైనది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేనొక మృతుని గురించి ప్రస్తావింతును. వీరు మన వైద్యులు గౌ॥ డాక్టర్ లతీఫ్ అహ్మద్ ఖురైషీ గారు. మన్జూర్ అహ్మద్ ఖురైషీ గారి కుమారులు. 19 జనవరి 2020 తేదీన మధ్యాహ్నము ఒకటింటికి తమ గృహములో 80 సం॥ల వయసులో సహజ మరణము పొందిరి.

انا للہ وانا الیہ راجعون. 1937 సం॥లో వీరి తండ్రి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హస్తమున బైఅత్ చేసిరి. వీరి తల్లి గౌ॥ మన్సూరహ్ బుష్రా గారు ఇంకా బ్రతికే వున్నారు. 1968 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా మీరు మా వద్దకు ఎప్పుడు వస్తున్నారని డాక్టర్ గారితో అడిగిరి. మీరెప్పుడు ఆదేశిస్తే అప్పుడే అని డాక్టర్ గారు బదులిచ్చిరి. మీరు రండి అని వారనిరి. కావున వారు ఇంగ్లాండ్ వదలి రబ్వా చేరు కొనిరి. ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో వారు వైద్యులుగా నియమితులైరి. అక్కడ సుదీర్ఘ కాలము వరకు సేవలందించిరి. 11 జూలై 1983 తేదీన వారు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఫజ్లె ఉమర్ అసుపత్రిగా నియమితులైరి. సుమారు 30 సం॥ల వరకు వారు ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో సేవలందించిరి. వారి సతీమణి కొద్ది రోజుల క్రితం మృతి చెందిరి. నేను వారి గురించి కూడ ప్రస్తావించితిని. ఆమె మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. గత జుమాలో నేను వారి జనాజ నమాజ్ చదివించితిని. రెండు రోజుల తర్వాత వీరు కూడ మృతి చెందిరి. అనగా సతీమణి మరణించిన 15 రోజుల తర్వాత వీరు కూడ మృతి చెందిరి. వీరి వెనుక ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుమారుడు అతావుల్ మాలిక్ ఇట్లనిరి. నాకు తెలివి వచ్చినప్పటి నుండి తండ్రి గారు ఎన్నడు తహజ్జుద్ నమాజ్ వదిలి పెట్టలేదు. వివాహము జరిగిన మొదటి రాత్రి నుండే వారు తహజ్జుద్ నమాజ్ సలిపేవారని మా తల్లి మాకు తెలిపినది. అనగా సుమారు 50 సం॥ కంటే ఎక్కువ కాలం నుండి వారు ప్రతి రోజు తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా చదివినారు.

వారి రెండవ కుమారులు డా॥ ఖురైషీ ముహమ్మద్ అహ్మద్ మహ్మూద్ ఇట్లు తెలిపిరి. ఖలీఫా సాలిస్ వారి గురించి ఇట్లనిరి. వీరు వైద్యులు మాత్రమే కాదు దుఆ చేసే వైద్యులు. ప్రతి రోగి కొరకు దుఆ చేస్తారు. ప్రతి కాగితంపై మొదట బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీం వ్రాసి దాని క్రింద వువష్షాఫి అని వ్రాస్తారు.

అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! క్షమించు గాక! వారి పిల్లలకు కూడ సహనము, స్థైర్యము ప్రసాదించు గాక! వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక! వారి తల్లి తీవ్ర అనారోగ్యముతో వున్నారు. అల్లాహ్ తఆలా వారిని కూడ కరుణించి, అనుగ్రహించు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |